# శాంతి శక్తి యొక్క మహాత్మ్యం ...... 5-3-84

శాంతి సాగరుడు అయిన శివబాబా శాంతిస్వరూప పిల్లలతో మాట్లాడుతున్నారు.

శాంతి సాగరుడు అయిన బాబా తన శాంతి అవతారాలైన పిల్లలతో కలుసుకోవటానికి వచ్చారు. ఈ నాటి ప్రపంచంలో అన్నింటి కంటే అవసరమైన వస్తువు శాంతి. అటువంటి శాంతిదాతకి పిల్లలు మీరు ఎంతగా ఎవరికైనా వినాశీ ధనం, వినాశీ సాధనాలు ద్వారా శాంతి తీసుకోవాలి అనుకున్నా సత్యమైన అవినాశీ శాంతి లభించలేదు. ఈనాటి ప్రపంచం ధనవంతం అయినా, సుఖ సాధనాలున్నా కానీ అవినాశీ సదాకాలిక శాంతికి బికారీలు. ఇటువంటి శాంతికి బికారీ ఆత్మలకి మాష్టర్ శాంతిదాత, శాంతి భండారా, శాంతి స్వరూప ఆత్మలైన మీరు సహాయం ఇచ్చి సర్వుల శాంతి యొక్క దాహాన్ని, కోరికను పూర్తి చేయండి. బాప్‌దాదాకి అశాంతి పిల్లలను చూసి దయ వస్తుంది. ఇంత ప్రయత్నం చేసి విజ్ఞాన శక్తితో ఎక్కడ నుండి ఎక్కడకు చేరుకున్నారు. ఏమేమి తయారు చేస్తున్నారు? రాత్రిని పగలుగా కూడా చేసేస్తున్నారు. పగలును రాత్రిగా కూడా చేసేస్తున్నారు. కానీ మీ ఆత్మ యొక్క స్వధర్మం శాంతి. దానిని పొందలేకపోతున్నారు. ఎంతగా శాంతి వెనుక పరిగెడుతున్నారు! అంతగా అల్పకాలిక శాంతి తర్వాత పరిణామంగా అశాంతియే లభిస్తుంది. అవినాశీ శాంతి సర్వ ఆత్మలకి ఈశ్వరీయ జన్మ సిద్ధాధికారం. కానీ జన్మ సిద్ధాధికారం వెనుక ఎంత శ్రమ చేస్తున్నారు. సెకను యొక్క ప్రాప్తి. కానీ సెకను యొక్క ప్రాప్తి వెనుక పూర్తి పరిచయంలేని కారణంగా ఎన్ని ఎదురు దెబ్బలు తింటున్నారు? పిలుస్తున్నారు. అరుస్తున్నారు. అలజడి అయిపోతున్నారు. ఇటువంటి శాంతి వెనుక పరిగెట్టేవారు మీ ఆత్మిక రూపంలోని సోదరులకి సోదరులు అనే దృష్టిని ఇవ్వండి. ఈ దృష్టి ద్వారానే వారి సృష్టి మారిపోతుంది.

మీరందరూ శాంతి అవతారాత్మలు. సదా శాంతిస్వరూప స్థితిలో స్థితులయ్యి ఉంటున్నారు కదా! సెకనులో స్వధర్మం యొక్క స్థితిని అనుభవం చేసుకుంటున్నారు కదా! అశాంతికి సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేసారు కదా! అశాంతికి వీడ్కోలు ఇచ్చేసే కార్యక్రమం చేసేశారా లేక ఇప్పుడు చేయాలా? అశాంతికి వీడ్కోలు ఇచ్చే కార్యక్రమం కూడా ఇప్పుడు చేయాలి అనే వారు ఇక్కడ ఉన్నారా? దాని తారీఖు నిర్ణయించారా? ఇప్పుడు కార్యక్రమం చేయాలనేవారు చేతులు ఎత్తండి. స్వప్నంలో కూడా అశాంతి రాకూడదు. స్వప్నాలు కూడా శాంతిమయంగా అయిపోయాయి కదా? శాంతిదాత బాబా, శాంతి స్వరూపాలు మీరు. ధర్మం కూడా శాంతి. కర్మ కూడా అశాంతి. అంటే అశాంతి ఎక్కడ నుండి వస్తుంది? మీ అందరి కర్మ ఏమిటి? శాంతిని ఇవ్వటం. ఇప్పుడు కూడా మీ అందరి భక్తులు హారతి ఇస్తూ ఏమంటారు? శాంతిదేవా! అంటారు. ఎవరికి అలా హారతి ఇస్తున్నారు? బాబాకా లేక మీకా? శాంతిదేవి యొక్క పిల్లలు సదా శాంతి యొక్క మహాదాని, వరదాని ఆత్మలు. శాంతి కిరణాలు విశ్వంలో మాష్టర్ జ్ఞాన సూర్యులుగా అయ్యి వెదజల్లేవారు. ఇదే నషా ఉంది కదా! బాబాతో పాటూ మేము కూడా మాష్టర్ జ్ఞానసూర్యులం. లేదా శాంతి యొక్క కిరణాలను వెదజల్లే మాష్టర్ సూర్యులం అని.

మీ వృత్తి ద్వారా సెకనులో స్వధర్మం యొక్క పరిచయాన్ని ఇచ్చి స్వస్వరూపంలో స్థితులు చేయగలుగుతున్నారా? ఏ వృత్తి? ఈ ఆత్మకు కూడా అంటే మా ఈ సోదరుడికి కూడా బాబా యొక్క వారసత్వం లభించాలి అని. ఈ శుభవృత్తి లేదా శుభభావనతో అనేకాత్మలకు అనుభవం


Created by Universal Document Converter

చేయించగలుగుతున్నారా? ఎందుకు? భావనకు ఫలం తప్పకుండా లభిస్తుంది. మీ అందరిదీ శ్రేష్టభావన లేదా స్వార్ధరహిత భావన. ఇటువంటి భావనకి ఫలం లభించకుండా ఉండదు. బీజం శక్తిశాలిగా ఉన్నప్పుడు ఫలం తప్పక లభిస్తుంది. కేవలం శ్రేష్ట భావన యొక్క బీజానికి సదా స్మృతి అనే నీరు పోస్తూ ఉండండి. సమర్ధ ఫలం ప్రత్యక్షరూపంలో తప్పక లభించవలసిందే. అవుతుందా? అవ్వదా? అనే ప్రశ్నే లేదు. సదా సమర్ధ స్మృతి యొక్క నీరు అంటే సర్వాత్మలపట్ల శుభభావన అంటే విశ్వ శాంతి యొక్క ప్రత్యక్ష ఫలం లభించవలసిందే. సర్వాత్మల జన్మ జన్మల ఆశ బాబాతో పాటూ పిల్లలందరూ కూడా పూర్తి చేసుకున్నారు. మరియు సర్వుల ఆశ అవ్వవలసిందే. ఇప్పుడు అశాంతి యొక్క ధ్వని నలువైపులా మ్రోగుతుంది. తనువు, మనస్సు, ధనం, జనం అన్నివైపుల నుండి అశాంతిని అనుభవం చేసుకుంటున్నారు. భయం, సర్వప్రాప్తుల సాధనాలు కూడా అశాంతిని అనుభవం చేయిస్తున్నాయి. ఈనాటి ఆత్మలు ఏదో ఒక భయానికి వశీభూతం అయి ఉన్నారు. తింటున్నారు. నడుస్తున్నారు. సంపాదిస్తున్నారు. అల్పకాలిక మజా కూడా జరుపు కుంటున్నారు. కానీ రేపేమవుతుందో తెలియదు అనే భయం. సింహాసనం భయం. నేతలే భయం యొక్క కుర్చీపై కూర్చున్నారు. అప్పుడు ప్రజలు ఏమవుతారు? ఎంత పెద్ద నాయకుడో అంత అంగరక్షకుడు ఉంటాడు ఎందుకు? భయం కదా? భయం అనే సింహాసనంపై అల్పకాలిక మజా ఏమవుతుంది? శాంతిమయమా లేక అశాంతిమయమా? బాప్‌దాదా ఇలా భయభీతులైన పిల్లలకి సదాకాలిక సుఖమయ, శాంతిమయ జీవితం ఇవ్వటం కోసం పిల్లలైన మిమ్మల్నందరినీ శాంతి అవతారాల రూపంలో నిమిత్తం చేసారు. శాంతి యొక్క శక్తితో ఖర్చు లేకుండా ఎంత వరకు చేరుకోగలరు? ఈ లోకం కంటే కూడా అతీతంగా మీ మధుర ఇంటికి ఎంత సహజంగా చేరుకుంటున్నారు? శ్రమ అనిపిస్తుందా? శాంతి శక్తితో ప్రకృతి జీత్‌లుగా మాయజీత్‌లుగా ఎంత సహజంగా అవుతున్నారు? దేని ద్వారా? ఆత్మిక శక్తి ద్వారా. ఇప్పుడు అణుశక్తి మరియు ఆత్మిక శక్తి రెండూ కలిసిపోతాయి. ఆత్మికశక్తితో అణుశక్తి కూడా సత్వప్రధాన బుద్ధి ద్వారా సుఖం యొక్క కార్యంలో ఉపయోగపడుతుంది. అప్పుడు రెండు శక్తుల కలయిక ద్వారా శాంతిమయప్రపంచం ఈ భూమిపై ప్రత్యక్షం అవుతుంది. ఎందుకంటే శాంతి, సుఖమయ స్వర్గం యొక్క రాజ్యంలో రెండు శక్తులు ఉంటాయి. సత్వప్రధాన బుద్ధి అంటే సదా శ్రేష్ట సత్యకర్మ చేసే బుద్ధి, సత్యం అంటే అవినాశీ. ప్రతీ కర్మ అవినాశీ బాబా అవినాశి, అవినాశీ ఆత్మ ఈ స్మృతిలో అవినాశీప్రాప్తి గలవారిగా అవుతారు. అందువలన సత్యకర్మ అని అంటారు. ఇలా సదాకాలికంగా శాంతినిచ్చేవారు శాంతి అవతారాలు. అర్ధమైందా? మంచిది.

ఈ విధంగా సదా సత్వ ప్రధాన స్థితి ద్వారా సత్యకర్మ చేసే ఆత్మలకు, తమ శక్తిశాలి భావన ద్వారా అనేకాత్మలకు శాంతి యొక్క ఫలం ఇచ్చేవారికి, సదా మాష్టర్ దాతగా అయ్యి, శాంతిదేవ్‌గా అయ్యి శాంతి యొక్క కిరణాలు విశ్వంలో వెదజల్లేవారికి, బాబా యొక్క విశేషకార్యం యొక్క సహయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.



Created by Universal Document Converter